ఉగాది అందరికీ శుభాలనివ్వాలి

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం : శ్రీవిశ్వావసునామసంవత్సరం జిల్లాలోని ప్రతి ఒక్కరికి శుభాలను అందించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆకాంక్షించారు. ఈ ఏడాది పొడవునా జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆశించారు. తెలుగువారి నూతన సంవత్సరాది సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ ఆయన ఒక ప్రకటనలో ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరంలో రెండు జిల్లాల్లో పంటలు సంవృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో తులతూగాలని చైర్పర్సన్ కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

ఈవీఎం గోదాముల తనిఖీలో కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శనివారం తనిఖీ చేశారు. షట్టర్లకు వేసిన సీళ్లను తెరిపించి, లోపల గదుల్లో ఉంచిన ఈవిఎంలను పరిశీలించారు. మొత్తం ఏడు నియోజకవర్గాల గదులను తెరిపించి తనిఖీ చేశారు. అనంతరం దగ్గరుండి సీళ్లను వేయించారు. గోదాములవద్ద భద్రతను సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డిఓ డి.కీర్తి, తాహసీల్దార్ సుదర్శన్, ఎన్నికల సూపరింటిండెంట్ భాస్కరరావు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

గుర్ల : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శనివారం నిర్వహించిన బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలుకు 587 మంది హాజరయ్యారని ఎంపీడీవో శేషుబాబు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు ఉదయం పది నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు నిర్వహించారు. ఐఓబి, ఎస్బిఐ, డిసిసిబి, ఏపీజీవీబీ బ్యాంకులకు సంబంధించిన మేనేజర్లు పాల్గొన్నారు దరఖాస్తు పరిశీలించి స్వీకరించారు. అప్లికేషన్ పరిశీలించిన తర్వాత బ్యాంకు విల్డింగ్‌కు అవకాశం కల్పిస్తామని వారు తెలిపారు. మొత్తం 101 రుణాలు 587 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

తెర్లాం : మండల పరిషత్ కార్యాలయంలో

శనివారం జరిగిన బి.సి. కార్పొరేషన్ లోన్స్‌కు సంబంధించి బ్యాంకర్ల సమక్షంలో లబ్ధిదారులు దరఖాస్తులు పరిశీలించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.రాంబాబుకి 660 మంది లబ్ధిదారుల దరఖాస్తులను స్క్రూటినీ చేయటం జరిగిందని ఎండిఓ విలేఖరితో తెలిపారు.

ఈనెల 31న లేగదూడల ప్రదర్శన

పశువైద్యాధికారి డాక్టర్ గాయత్రి

విశాలాంధ్ర-సక్కవరపుకోట: ఈనెల 31న మండలంలోని మరపల్లి గ్రామంలో మూగజీవాలైన ఆడపిల్లల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతుందని లక్కవరపుకోట పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇందులో మూడు కేటగిరీలలో లేగ దూడల ప్రదర్శన ఉంటుందని అన్నారు మూడు నెలల వయసు ఉన్న ఆడ పెయ్యలు, 3-6 నెలల వయస్సు ఉన్న ఆడ పెయ్య లు6-12 నెలల వయస్సు ఉన్న ఆడ పెయ్యాలు కనీసం 40 నుంచి 50, ఆడ పేయ్య పెట్టాలి అన్నింటిలో ఆరోగ్యంగా సరైన సంరక్షణతో ఉన్న పెయ్యాలకి మొదటి రెండు మూడు బహుమతులు ఇవ్వబడుతుందని తెలిపారు. పాల్గొన్న రైతులందరికీ బహుమతి ఉంటుందని ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

విద్యార్థి మృతిపై సమగ్ర నివేదిక ఇవ్వండి

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతంపేట ఐటీడీఏ పరిధిలో దోనుబాయి గిరిజన ఆశ్రమ విద్యార్థి మృతి పట్ల రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆవేదన వ్యక్తం చేసారు. దోనుబాయి ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సవర చలపతి మంచంపై నుంచి పడి మృతి చెందిన సంఘటన వివరాలను సంబంధిత అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. విద్య కోసం కుటుంబాలకు దూరంగా వుంటూ చదువుకుంటున్న విద్యార్థుల పట్ల అందరూ బాధ్యత తో వ్యవహరించాల్సివుందనీ, విద్యార్థి మృతికి సంబంధించి జిల్లా అధికారులు సమగ్ర నివేదిక అందించాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు.

ఏ ఇంటి ఆడబిడ్డో... పాపం.!

- **పిచ్చిదానిలా జామిలో తిరుగుతున్న యువతి**
- **వంటిపై గాయాలపై స్థానికుల అనుమానం**
- **అందంగా ఉండడమే ఆమె పాపమా.. అని ఆవేదన**
- **సేవలు చేసిచికిత్స చేయించిన పోలీసులు, సంఘసేవకులు**

విశాలాంధ్ర-జామి : ఆమెను చూస్తే పెద్దకుటుంబానికి చెందిన ఆడపిల్లగా అనిపిస్తుంది. దాదాపు 35నుంచి 37 ఏళ్ళ వయస్సు ఉంటుందని అంచనా.. కానీ ఆమె ఎవరో ఆమెకు గుర్తులేదు. తన సొంత వారు ఎవరో, తన స్వగ్రామం ఎక్కడో చెప్పలేని దుస్థితిలో ఉంది. కొద్ది రోజులక్రితం జామికి బట్టలమూటతో వచ్చి బస్టాండ్ సమీపంలోనే ఓచోట కూర్చుని ఉంటోంది. ఎవరైనా ఏదైనా ఇస్తే తీసుకునేది. పాపం ఏఇంటి బిడ్డో అనుకుని ప్రజలు నిట్టూర్చేవారు. ఆమె పిచ్చిది అంటే ఆమెను చూసేవారు ఎవరూ నమ్మేవారు కాదు. ఇలా గడుస్తున్న సమయంలో అనుకోకుండా ఆమె వంటి తీవ్ర గాయాలతో శనివారం ఉదయం స్థానికులకు కనిపించింది. నిండైనా చీరకట్టుతో ఉండే ఆమె వంటి జాకెట్టుకూడా లేదు. చేతిపైనా శరీరంపై పలు అవయవాలపైనా తీవ్రంగా గాయాలతో స్థానికులకు కనిపించడంతో ఒక్కసారిగా కనిపించడంతో ఆందోళన చెందారు. ఏమి జరిగిందని అడిగితే భయపడుతోంది. గతంలో ఎవరైనా ఏదైనా ఇస్తే తీసుకునేది కానీ ఇప్పుడు ఎవరు ఏది ఇచ్చినా విసిరి వడేస్తోంది. ఎవరైనా దగ్గరకు వస్తే భయపడుతోంది. ఇవన్నీ చూసిన స్థానికులు ఆమెపై ఎవరైనా

అఘాయిత్యం చేసి వుంటారనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయం ప్రస్తుతం జామి గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది. యువతికి చికిత్స చేయించిన పోలీసులు, సంఘ సేవకులు ఆ యువతి పరిస్థితిని తెలుసుకున్న జామి ఎస్ఐ వీర జనార్ధన్ తన సిబ్బందిని పంపించారు. స్థానిక సంఘ సేవకుడు రంభ ఎర్ని వెంకటరమణ పోలీస్ సిబ్బంది ఉమెన్ పోలీస్ సుబ్బలక్ష్మమ్మ, హెూంగార్డు నాయుడుతో కలిసి తన ఇంటికి తీసుకువెళ్ళి ఈయువతికి స్థానిక మహిళల సహకారంతో స్నానం చేయించి కొత్తబట్టలు వేయించారు. అనంతరం జామి పిహెచ్‌సికి తీసుకువెళ్ళి చికిత్స చేయించారు. ఆమెకు గాయాలు తీవ్రంగా కావడంతో ఇన్‌ఫెక్షన్ ఎక్కువయిందని, జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్ళాల్సి ఉందని వైద్యాధికారిణి తెలిపారు. దీంతో ఆమెను జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్ళేందుకు రంభ ఎర్ని వెంకటరమణ అంగీకరించారు. ఆమెకు అయ్యే ఖర్చుల నిమిత్తం స్థానిక వైసీపీ నేత, దేవాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంద్ర గోపాలకృష్ణ రూ.2వేలు ఆర్థిక సహాయం అందజేసారు.

'సైన్స్ ఇన్ ఫోకస్' ఫోటో జాతీయస్థాయి ప్రద్రర్శనలో వేణుగోపాల్ బృందానికి ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-రాజాం : ఫౌండేషన్ ఫర్ అడ్వాన్సింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇండియా(ఫాస్ట్ ఇండియా) వారి ఆధ్వర్యంలో జనవరి నెల 11, 12 తేదీలలో, ఫెర్గుస్సన్ కాలేజ్ పూణేలో జరిగిన 'నేషనల్ సైన్స్ ఫెస్టవల్'లో, 'సైన్స్ ఇన్ ఫోకస్' ఫోటో ప్రదర్శనలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంచరాం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పందూరు వేణుగోపాల్ తీసిన "ఒకే ఫ్రేమ్(ఫోటో)లో బహుళ కాంతి ధర్మాలు" అనే ఫోటో ప్రదర్శించడం జరిగింది. ఈ ఒకే ఒక్క ఫోటోలో కాంతికి సంభందించిన సమతల దర్పణంలో కాంతి క్రమ పరావర్తనం, కుంభాకార దర్పణం, పుటాకార దర్పణంలో కాంతి అక్రమ పరావర్తనం, కటకాలలో కాంతి వక్రీభవనం, కాంతి సంపూర్ణాంతర పరావర్తనం, కాంతి విక్షేపణం, కాంతి వివర్తనం వంటి పది ధర్మాలను

చూపించడం జరిగింది. గతంలో పేటెంట్ పొందిన "బహుళ సమాంతర కాంతి కిరణాలను ఉత్పత్తి చేసే పరికరం" మరియు సాధారణ సెల్ ఫోన్ సహాయంతో ఈ ఫోటో తియ్యడం జరిగింది. వందలాది సైన్స్ ఫోటోలు పోటీ పడగా కేవలం 30 సైన్స్ ఫోటోలను మాత్రమే జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసారు. ఈ ప్రదర్శన లో పందూరు వేణుగోపాల్ తీసిన సైన్స్ ఫోటోకి ప్రథమ బహుమతి వచ్చింది అని నిర్వాహకులు ఈమెయిల్ ద్వారా తెలియ చేసారు. సర్టిఫికెట్‌తో పాటు 30,000? నగదును బహుమతిగా అందచేస్తారని నిర్వాహకులు తెలియచేసారు. జాతీయ స్థాయి సైన్స్ ఫోటో ప్రదర్శన లో ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పందూరు వేణుగోపాల్ ను,ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి.వి వసంత కుమార్, ఇతర ఉపాధ్యాయులు, కంచరాం గ్రామ ప్రజలు అభినందించారు.

తాగునీటి సమస్య ఏ గ్రామంలోనూ రాకూడదు

పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలి
ఉపాధి కూలీలకు పని గంటలు మార్చాలి
మండల ప్రత్యేక అధికారి రామానందం

విశాలాంధ్ర-కొత్తవలస : ఈ వేసవిలో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కొత్తవలస మండల ప్రత్యేకాధికారి బి.రామానందం తెలిపారు. తాగునీరు, వడ గాల్పులు, ఉపాధి హామీ పనులు, పింఛన్ల పంపిణీ తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తవలస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వి.రమణయ్య అధ్యక్షతన శనివారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి రామానందం మాట్లాడుతూ వేసవిలో మంచినీటి సమస్య ఏ గ్రామ పంచాయతీలో రాకుండా చూసుకోవలసిన బాధ్యత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామ పంచాయతీలలో చలివేంద్రాల ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి పనులు చేసే కూలీలకు వేసవి తాపం తగలకుండా పని వేళలను మార్చాలని తెలిపారు. ఉదయం 6.30 నుండి 9.30 గంటల లోపు, సాయంత్రం 5 నుండి 7 గంటల లోపు పని వేళలు ఉండేలా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే చోట షామియానాలు వేయాలని, తాగు నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే పశు సంవర్ధక శాఖ అధికారులు పశు వులకు పశుగ్రాసం సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పశువుల కొరకు మీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ నీటి తొట్టెలు పశు, పక్ష్యాదులకు ఉపయోగ పడే విధంగా అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంటరావు, ఈఓపీఆర్డీ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్దార్ భగత్ సింగ్ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుంటాం

సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా విజయనగరంలో సిపిఐ రాజకీయ ప్రచారజాతా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో శనివారం పట్టణంలో కార్మిక వాడల్లో విస్తృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దుందుడుకు విధ్వంసకర విధానాలను అమలు చేయడం వలన శ్రామికవర్గ, ప్రజల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన విమర్శించారు కార్పొరేట్ సంపన్నుల లాభాలు పెరిగిపోతున్నాయని ద్రవ్యోల్బణం పెరిగిపోతూ ఉద్యోగ అవకాశాలు జీవన ప్రమాణాలు దిగజారిపోతున్నాయని పేర్కొన్నారు. ఆర్థిక అసమానతలు అత్యంత ప్రమాదకరంగా వేగంగా పెరుగుతూనే ఉన్నాయని బిలియనీర్ల సంపద పెరుగుదల మనకు స్పష్టంగా తెలిసిపోతూనే ఉంటుందని మరోపక్క రెండు పూటలా ఆహారం తినడానికి ఇబ్బందులు పడుతూనే ప్రజలు జీవిస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశ బడ్జెట్ సంపన్న వర్గాలకు రాయితీలు ఉపయోగపడే విధంగా ఉంటుందని ప్రజా ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాల రంగంలో బడ్జెట్ కేటాయింపులు లేవని ఆయన దుయ్యబట్టారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏర్పడి శత వార్షికోత్సవాలు సందర్భంగా ఈ రాజకీయ ప్రచార జాత నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య భారతదేశంలో నేడు మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని, వందేళ్ళ సిపిఐ జెండా పట్టి ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక, రైతు చట్టాలకు తూట్లు పొడుస్తూ, లౌకిక తత్వాన్ని, ప్రజా సమస్యలను నీరుగారుస్తు,

మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ మోడీ నియంతృత్వ విధానాలతో దేశాన్ని సర్వనాశనం చేస్తూ వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంస్కరణల పేరుతో కార్మిక సంఘాలను ఎత్తివేయడానికి మోడీ కుట్ర చేస్తున్నారు అని అన్నారు. మన రిపబ్లిక్ కీలకమైన లక్ష్యాలు, సోషలిజం, సెక్యులరిజం, సామాజిక న్యాయం, సమానత్వం, ఆశయాలను ప్రజలకు తెలియజేయడం కోసం సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా స్వాతంత్ర సమరయోధుడు విప్లవ యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఐ రాజకీయ ప్రచార జాతను ప్రారంభిస్తున్నామని ఇది ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగబోయే ప్రచార కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని బుగత అశోక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బలిజివీధి శాఖ కార్యదర్శి పొందూరు అప్పలరాజు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, కెల్ల సూర్యనారాయణ, పతివాడ శ్రీనివాసరావు, మజ్జి చిన్నా మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌లో వికసించిన జ్యోత్స్న

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : గుంటూరులో ఈ నెల 28న నిర్వహించిన రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో నగరానికి చెందిన జ్యోత్స్న మొదటి బహుమతి సాధించింది. భారత ప్రభుత్వం యువజన వ్యవహారంలో మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో 70 సంవత్సరాల భారత రాజ్యాంగం - హక్కులు కర్తవ్యాలు, ప్రగతి అనే అంశంపై ఆంగ్ల భాషలో మాట్లాడిన జ్యోత్స్న ఏప్రిల్ నెలలో జరగబోయే నేషనల్ లెవెల్ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంటులో మాట్లాడటానికి ఎంపికైనందుకు విజయ నగరం జిల్లాకు ఎంతో గర్వకారణం అని విజయనగరం జిల్లా కలెక్టర్ డా బి.అర్. అంబేద్కర్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె.వి.ఉజ్వల్, గణాంకధికారి కార్యక్రమ సహాయకులు పి.పృధ్వి ఎన్.వై.వి లు, విజయనగరం జిల్లా ప్రజలు అభినందనలు తెలిపారు.

ఈవారం పోలీస్ గ్రీవెన్స్ రద్దు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31న శెలవుగా ప్రకటించినందున జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' ను రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదులు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు మార్చి 31న ప్రజల్వెరూ రావద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

ఆశావహుల్లో నీళ్లు చల్లిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి!

- **రిజర్వేషన్ తారుమారుతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నేతలు**
- **మొదటి జాబితాలో బిసి, రెండో జాబితాలో ఎస్సీ, మూడో జాబితాలో ఎవరికో?**
- **రెండో జాబితాలో ఎస్సీ మహిళ ఖరారు కావడంతో ఎస్సీలో సంబరాలు గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జడ్పీటిసి కూడా ఎస్సీగా ఖరారయ్యి గెలుపొందిన వైనం... అయోమయంలో ఆశావహులు**
- **-- ఇది మెరకముడిదాం ఏఎంసి చైర్మన్ పరిస్థితి**

విశాలాంధ్ర-మెరకముడిదాం : చీపురుపల్లి నియోజకవర్గంలో మెరకముడుదాం మార్కెట్ యార్డ్ నామినేటెడ్ చైర్మన్ పదవులు కి ఆశావహులు బారులు తీరుతున్నారు. ఈ పదవిని ఆశించి ఎన్నికల ముందు పార్టీ మారిన నేతలూ ఉన్నారు. వారికి అభయహస్తం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నేతలు ఈ రిజర్వేషన్తో తలలు పట్టుకుంటున్నారు. వివరాల్లోనికి వెళ్ళగా, జిల్లాలో చీపురుపల్లి నియోజకవర్గం అంటే ఒక మార్క్, దానికి కారణం హేమ హేమీలు ఈ నియోజకవర్గ నుంచి గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఉన్నారు. దీనికి మచ్చు తునకగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నందమూరి తారక రామారావు అనుచరుడిగా గద్దె బాబురావు(కమ్మ సామాజిక వర్గం) చీపురుపల్లి నియోజకవర్గాన్ని శాసించారు. జిల్లాలో కాపుల సామాజిక వర్గం80 శాతం మంది ఉన్నారు. దీంతో అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ దివంగతులు, స్వయానా ఎక్స్ ఎంపీ బెల్లానా చంద్రశేఖర్ చిన్నాన్న అయినటువంటి ప్రముఖ వైద్యులు, కాపు సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ బిఎస్ఆర్ మూర్తికి జిల్లా బాధ్యతల అప్పజెప్పారు. ఆ సమయంలో బిఎస్ఆర్ మూర్తి ఎంపీగా ప్రయత్నాలు కొనసాగించారు. దాదాపు ఆయనకి ఎంపీ టికెట్ ఖరార్ అని జిల్లా వ్యాప్తంగా చర్చ సాగింది. ఆయనకు రావలసిన ఎంపీ టికెట్ మాజీ పార్లమెంటు సభ్యులు బొత్స సత్యనారాయణను వరించింది. దాంతో జిల్లాలో బొత్స మార్కు మొదలైంది. జిల్లాలో ఉన్న బొత్స మార్క్ చీపురుపల్లికి వ్యాపించింది. దీంతో చీపురుపల్లి నియోజకవర్గం జిల్లాలో తలమానికంగా మారింది. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో చీపురుపల్లి నియోజక వర్గంలో మార్కెట్ కమిటీ యార్డ్ చైర్మన్ పదవికి ఆశావహులు క్యూ కడుతున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు ఆశావాహులకు రిజర్వేషన్లు, గుదిబండగా మారి, గొంతులో వెలంకాయి పడ్డట్లు అయ్యింది. మెరకముడిదాం మార్కెట్ కమిటీ

చైర్మన్ పదవి పరిస్థితి వచ్చేసరికి కొత్తగా పార్టీలో చేరిన నేతల మధ్య ఆది నుంచి పార్టీని నమ్ముకున్నటువంటి నేతల మధ్య ఈ నామినేటెడ్ పదవి పై వైరుధ్యం నెలకొంది పై పదవి పై ఆశలు పెట్టుకున్న వారు కో కొల్లలు. మొదటి లిస్టులో చీపురుపల్లి మెరకముడిదాం ఏఎంసీ చైర్మన్ పదవికి బీసీ అని, రెండవ లిస్టులో చీపురుపల్లి కి ఓసి మహిళ అని మెరకముడిదాం మార్కెట్ కమిటీ చైర్మన్ కి ఎస్సీ మహిళ అని రెండో జాబితా ప్రకటించినట్లు విశ్వసనీయ సమాచారం. మూడో జాబితాలో రిజర్వేషన్లు ఏవిధంగా తారు మారవుతాయో వేచి చూద్దాం. ఏది ఏమైనప్పటికీ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని వేయికళ్లతో ఆశావహులు ఎదురు చూస్తున్నారన్నది జగమెరిగిన సత్యం.

కోటలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బొబ్బిలి : తెలుగుదేశం పార్టీ నేటికి 42వసంతాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా కోటలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే బేబీనాయన పార్టీ జెండాను ఎగురవేసి, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే, దక్షిణ దేవిడీ జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం, పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌పై పార్టీ విశిష్టతను గురించి వివరిస్తూ ప్రదర్శించిన శ్రేణులతో కలిసి వీక్షించారు. తదుపరి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు.

వారపు సంత ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తాం

- రూ.7,03,601లకు వారపుసంత ఆశీల వేలంపాట ఖరారు

- జెడ్పీ డిప్యూటీ సిఈఓ వెంకటరామన్

విశాలాంధ్ర-కొత్తవలస : జిల్లా పరిషత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న కొత్తవలస వారపుసంత (మంగళవారం) 2025-26 (2025 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2026 మార్చి 31 తేదీ వరకూ) సంవత్సర కాలం పాటూ ఆశీలు వసూలు చేసేందుకు గానూ కొత్తవలస మండలపరిషత్ కార్యాలయంలో జెడ్పీ డిప్యూటి సిఈఓ వెంకటరామన్, ఎమ్పీడీఓ పి.రమణయ్య ఆద్వర్యంలో శనివారం నిర్వహించిన బహిరంగ వేలంపాటలో జామి మండలం, దుంపల కొత్తూరు గ్రామానికి చెందిన గుత్తేదారు రెడ్డి అప్పలసూర్యనారాయణ రూ.7లక్షల3వేల601ల హెచ్చు ధరకు పాడి దక్కించుకున్నారు. మొత్తం పాటలో ఆరుగురు రూ.50వేల చొప్పున ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారపుసంత సమస్యలను కొత్తవలస మేజరు పంచాయితీ సర్పంచ్ మచ్చఎర్రయ్య రామస్వామి, మాజీ సర్పంచ్ గొరపల్లి రాము, తుమ్మికాపల్లి సర్పంచ్ విరోతి కొండలరావు తదితరులు జెడ్పీ డిప్యూటి సిఈఓ వెంకటరామన్ దృష్టికి తీసుకెళ్ళారు. పారిశుధ్య నిర్వహణలో తలెత్తుతున్న ఇబ్బందులు, ప్రహరీ లేకపోవడం, క్రమపద్ధతిలో దుఖానాలు లేకపోవడం, భూమి ఎత్తు పల్లాల సమస్య వలన వ్యాపారులు పడుతున్న ఇబ్బందులు, వర్షాకాలంలో నిర్వహణ ఇక్కట్లుపై చర్యలు చేపట్టాలని కోరారు. కొత్తవలస వారపుసంత ప్రాంగణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు త్వరలో చర్యలు చేపడతామని, ఇప్పటికే జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు దృష్టిలో ఈఅంశం ఉందని డిప్యూటీ సిఈఓ స్పష్టం చేసారు.

అడ్డగోలుగా నిర్మాణాలు... పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పంట పొలాలకు వర్షపు నీరు పారే కాలువ సైతం యదేచ్చగా కబ్జాకి గురవు తున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ పాలకులు గానీ పట్టించుకోక పోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చీపురుపల్లి పట్టణం నుండి కూత వేటు దూరంలో గల శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి సమీపంలో ప్రధాన రహదారికి ఆనుకుని పంట పొలాలకు వర్షపు నీరుని అందించే కాలువను కొంతమంది యదేచ్చగా కబ్జా చేస్తూ శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాల్లో భాగంగా ఇప్పటికే సిమెంట్ పిల్లర్లు సైతం పూర్తి చేశారు. వర్షాలు పడే సమయంలో పొలాలకు అవసరమైన సాగునీరు ఈ నిర్మాణాలు కారణంగా నిలిచిపోవడంతో పాటు పంట పొలాల పైకి ఉప్పొంగిపోయే ప్రమాదం ఉందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కాలువ నీరు పొంగితే సమీపంలో గల కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణము కూడా ముంపునకు గురి అయ్యే ప్రమాదం ఉందంటూ కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు చీపురుపల్లి పోలీసులతోపాటు రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి ఉన్నారు. నిర్మాణాలను నిలుపుదల చేయకపోతే రానున్న వర్షాకాలంలో కాలువ ముంపునకు పోయే ప్రమాదం ఉందంటూ తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇటువంటి అనుమతులు లేకుండా గత నెల రోజులుగా ప్రధాన రహదారిని ఆనుకుని నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ ఏ ఒక్క అధికారి ఎందుకు పట్టించుకోవడం లేదంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు యదేచ్ఛగా జరుగుతున్న అక్రమ కట్టడాల పైన దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి : అశోక్ గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం

పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళు లు అర్పించారు. అనంతరం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు నివాళులు అర్పించారు. తదుపరి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌పై పార్టీ విశిష్టతను వివరిస్తూ వీడియోను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న నాయకులు వారికి పార్టీ తో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కొరకు ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. అందుచేత మొక్కలు నాటాలని, పిట్టలకు నీరు అందించేలా ఒక పాత్రలో ప్రతిరోజూ అందుబాటులో నీటిని ఏర్పాటు చేసేలా అందరు కృషి చేయాలనీ అన్నారు. అందుకు గాను నియోజకవర్గంలో గల అన్ని వార్డులు/గ్రామాలకు ఒక మట్టి పాత్రను, ఒక మొక్కను అందజేశారు. ఇదే స్ఫూర్తితో అందరు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు అందరు పాల్గొన్నారు.

ఏప్రిల్ 2న బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర- దత్తిరాజేరు : మండల పరిషత్ కార్యాలయంలో వచ్చేనెల 2వ తేదీన అనగా బుధవారం బిసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి మండలంలో గల 17 గ్రామ సచివాలయాల పరిధిలో 362 మంది ఆన్లైన్లో దరఖాస్తు లు చేయడం జరిగిందని ఎంపీడీఓ వైవి రాజేంద్రప్రసాద్ శనివారం విలేకరులకు తెలియ జేసారు. పాచలవలస, రామచంద్రపురం, కోరపుకొత్తవలస, కె.కృష్ణాపురం, షికారుగంజి, చినకాద, ఇంగిలాపల్లి, పెదమానాపురం, మరడాం సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి 1గంట వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మిగతా గ్రామాలకు బ్యాంకర్ల సమక్షంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతాయని తెలియజేసారు. కావున సకాలంలో అందరూ హాజరు కావాలని అన్నారు.

వైసిపి నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-రాజాం/రేగిడి : రాజాం నియోజకవర్గం రేగిడి మండలం ఉంగరాడ గ్రామ ఎంపీటీసీ ప్రతినిధి పిల్లా గౌరీనాయుడు తండ్రి పిల్లా సూర్యనారాయణ ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే రాజేష్ ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు టంకాల అచ్చెన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు వావిలపల్లి జగన్మోహన్ రావు,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కరణం శ్రీనివాస రావు, ఎంపీటీసీలు మజ్జి శ్రీనివాస రావు, పిల్లా రోజమ్మ ,కెల్ల మన్మథ రావు, పొట్నూరు శ్రీనివాస రావు, ముంజేటి కిషోర్, కెంబూరు గోవిందా, డా. బి.నరేంద్ర, గౌరి నాయుడు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండతీవ్రత, వడగాల్పులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : వేసవికాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఉరుములతో కూడిన వర్షం పడేప్పుడు చెట్ల క్రింద నిలబడరాదు.

వడదెబ్బ లక్షణాలు... తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జర్వం కలిగియుండటం, మత్తునిద్ర, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.

ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.

స్థానిక వాతావరణ సమాచారం తెలుసుకుంటూ అప్రమత్తంగా ఉండండి. టీవి చూడండి, రేడియో వార్తలు వినండి, వార్తాపత్రికలు చదవండి. నెత్తికి టోపి పెట్టుకోండి లేదా రూమాలు కట్టుకోండి, తెలుపురంగు గల కాటన్ వస్త్రాలను ధరించండి. అదేవిధంగా మీ కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించండి. వీలైనంత వరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించండి. దాహం వేయకపోయిన తరుచుగా నీటిని తాగండి. ఉప్పుకలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓ ఆర్ యస్ కలిపిన నీటిని తాగవచ్చును.వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించండి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు గాని, నిమ్మరసముగాని, కొబ్బరినీరు గాని తాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్ళినప్పుడు తలతిరుగుట, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుణ్ణి సంప్రదించండి.ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోండి. ఫ్యాను వాడండి. చల్లని నీరుతో స్నానం చేయండి. తక్కువ ఖర్చుతో కూడిన చల్లదనం కోసం ఇంటిపై కప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్, థర్మోకోల్ ఇన్సులేషన్ ను ఉపయోగించండి. మేడపైన మొక్కలు, ఇంట్లో ని మొక్కలు (ఇండోర్ ప్లాంట్స్) భవనాన్ని చల్లగా ఉంచుతాయి. అదేవిదంగా ఉష్ణతాపాన్ని తగ్గిస్తాయి.

ఎండా తీవ్రతంగా ఉన్నప్పుడు చేయకూడనివి : ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. వేసవి కాలంలో నలుపురంగు,మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదు.మధ్యాహ్నం తరువాత (మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 3గంటల మధ్యకాలంలో) బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిచేయరాదు. బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదు. వీరిపై ఎండ ప్రభావం త్వరగా చూపే అవకాశం ఉంది. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ

మరియు కార్బోనేటేడ్ శీతల పానీయాలు మానుకోండి. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్దాలను తీసుకోవద్దు. ప్రకాశించే లైట్ బల్బులను వాడటం మానుకోండి, అవి అనవసరమైన వేడిని విడుదల చేస్తాయి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే తేనె వంటి తీపివదార్థములు తీసుకొనకూడదు. శీతలపానీయములు మరియు ఐస్ వంటివి తీసుకుంటే అనారోగ్యము ఏర్పడుతుంది. ఎండ ఎక్కువగా వున్న సమయంలో వంట చేయకుండా ఉండండి. వంట గది తలుపులు మరియు కిటికీలను తీసివుంచి తగినంత గాలి వచ్చేవిదంగా చూసుకోండి. వడ దెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన గుడ్డతో తుడువరాదు. దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏ మాత్రం ఆలస్యం చేయరాదు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి : సోము రాంబాబు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : మహాత్మ జ్యోతిరావుపూలేను స్ఫూర్తిగా తీసుకొని బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని జోన్ 1 ఇంచార్జ్ సోము రాంబాబు అన్నారు. విజయనగరం జిల్లా బి.ఎస్.పి పార్టీ

కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో జరగబోయే జ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జయంతి సందర్భంగా బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. లేనిచో జిల్లా అధ్యక్షుడు కొమ్ము సోములు ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం బహుజన సమాజ్ పార్టీ నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 85% ఉన్న బహుజనులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఉత్తర్ ప్రదేశ్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో కూడా అగ్రకులాల పార్టీలను గెద్దదించి బహుజన సమాజ్ పార్టీని అంగీకారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు, అధ్యక్షులు గౌరీ, అర్జీ పైడ్రాజు, ఎం. ప్రకాష్ రావు, మన్నాల రాము, ఏరుకొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజాం : రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి, తెదేపా ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం తెదేపా 43వ సంవత్సరం ఆవిర్భావం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి పార్టీ నాయకులు కార్యకర్తలకు తినిపించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అయిన నంది సూర్య ప్రకాశరావు, సుమల వెంకట మన్మధరావు,గురవాన నారాయణరావు, పిన్నింటి మోహన రావు,కిమిడి అశోక్ కుమార్, వంగా వెంకటరావు, లచ్చు భుక్త కృష్ణమూర్తి, టంకాల కన్నం నాయుడు, ఉరిటి సురేంద్ర, బాణాన విష్ణు లకు ఘన సత్కారం చేసి దుస్సలువా వేసి, ఎన్టీఆర్ చిత్రపటం, పూలబొకెను అందజేసి అభినందించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టడం అప్పట్లో ఒక చరిత్ర అని అన్నారు. ఆ పథకం దేశవ్యాప్తంగా ఆహారభద్రత చట్టం రూపకల్పనకు దారితీసింది. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు, పేదలకు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు, తెలుగు గ్రామీణ క్రాంతి పథం వంటి పథకాలు, వివిధ రకాల పేర్లతో నేటికీ చలామణి అవుతూనే వున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గుర్ల : మండలంలో మండల పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఎగురవేశారు తర్వాత పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్

నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్ని సన్యాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ మహేశ్వరరావు మాట్లాడుతూ,టీడీపీని 1982 మార్చి 29న దివంగత ఎన్టీ రామారావు స్థాపించారని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటం, పేదలు, రైతులు, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలవడం పార్టీ లక్ష్యంగా ఏర్పడిందని, 43 ఏళ్ల ప్రస్థానంలో టీడీపీ ఐదుసార్లు ఏపీలో అధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో అత్యంత విజయవంతమైన రాజకీయ పార్టీగా నిలిచిందని, టిడిపి అధికారంలో ఉన్నన్నాళ్ళు మన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తూ అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ఏవైతే ఉన్నత లక్ష్యాలతో స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేశారో ఆ లక్ష్యసాధనకు ప్రతి తేదేపా కార్యకర్త కృషి చేశారని, తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తలే వరమని దేశ పార్టీలన్నింటిలో తెలుగుదేశం పార్టీ బలంగా నిలబడడానికి కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంతకాలం స్వర్గీయ ఎన్టీఆర్ ను, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీని ప్రజలు మర్చిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సంచాన సన్యాసినాయుడు, కనిమేరక కృష్ణ, మండల అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

గుర్ల : మండలంలో పాలవలస తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. తర్వాత పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకర రమణమూర్తి మాట్లాడుతూ,టీడీపీని 1982 మార్చి 29న దివంగత ఎన్టీ రామారావు స్థాపించారని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటం, పేదలు, రైతులు, మధ్యతరగతి వర్గాలకు అండగా నిలవడం పార్టీ లక్ష్యంగా ఏర్పడిందని, 43 ఏళ్ల ప్రస్థానంలో టీడీపీ ఐదుసార్లు ఏపీలో అధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో అత్యంత విజయవంతమైన రాజకీయ పార్టీగా నిలిచిందని, టిడిపి అధికారంలో ఉన్నన్నాళ్ళు మన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తూ అద్భుతమైన ప్రగతిని సాధించిందని, ఏవైతే ఉన్నత లక్ష్యాలతో స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని ఏర్పాటు చేశారో ఆ లక్ష్యసాధనకు ప్రతి తేదేపా కార్యకర్త కృషి చేశారని, తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తలే వరమని దేశ పార్టీలన్నింటిలో తెలుగుదేశం పార్టీ బలంగా నిలబడడానికి కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. తెలుగుజాతి ఉన్నంతకాలం స్వర్గీయ ఎన్టీఆర్ ను, ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీని ప్రజలు మర్చిపోరని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సుంకరి పైడినాయుడు, వల్లూరు బంగారనాయుడు, గేదెల అప్పలనాయుడు, వల్లూరు భాస్కరరావు, సుంకరి ఉపేంద్ర, గేదెల సత్యం, సుంకరి సత్యం, వల్లూరు పైడితల్లి నాయుడు, అప్పలనాయుడు పొట్నూరు అప్పలనాయుడు, సుంకరి రమణ, కోడి సంతోష్, సంచాన ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన

వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందించాలని దృఢ సంకల్పంతో ఆవిర్భవించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చీపురుపల్లి మండల కార్యాలయం ముందు గల ఎన్టీ రామారావు విగ్రహం వద్ద గద్దె పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన కానరాక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూర్చే విధంగా పలు విధానాలతో రూపకల్పన చేసి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని ఆయన అన్నారు. నిరంకుశ పాలనాలతో విసిగి చెందిన రాష్ట్ర ప్రజానీకం ఎన్టీ రామారావు రూపకల్పన చేసి ప్రచారం చేసిన విధానాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన అన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల లోని భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుందని అన్నారు... రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రజలు పార్టీని వీడి లేదని ఆయన అన్నారు... ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన అన్నారు... తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లినాయుడు, గద్దె అనురాగ్, తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు, మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామ నాయుడు ఆర్ ఇ సి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు తదితరులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు... ఈ కార్యక్రమంలో మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎలకల అప్పారావు నాయుడు మహంతి అప్పలనాయుడు కెల్ల రామారావు శ్రీనివాసరావు, బాణాల రామకృష్ణ, మహంతి అప్పలనాయుడు, గవిడి నాగరాజు, రాంబాబు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మెంటాడ : తెలుగువారి కీర్తి ఖ్యాతి గుండెచప్పుడు తెలుగుదేశంపార్టీ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అన్నారు. శనివారం మెంటాడ మండలంలోని మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసు వద్ద తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చలుమూరి వెంకట్రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగువాడి గొప్పతనం దేశవ్యాప్తంగా చాటేందుకు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని అన్నారు. దేశవ్యాప్తంగా తెలుగుదేశం జెండా పండుగను ఒక పండుగ లాగా ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం తెలుగువారిలో ఆత్మ విశ్వాసం, మనోధైర్యం నింపడానికి తెలుగు చలనచిత్ర రారాజు, కారణజన్ముడు, మహోన్నతుడు, తెలుగోడు గుండెచప్పుడు, ఆంధ్రుల అన్న ఎన్టీఆర్ అని అన్నారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్లె ముసలి నాయుడు చలుమూరి పెద్ద వెంకట్రావు చొక్కాకు సన్యాసినాయుడు పల్లె సింహాద్రి సిరిపురం గురునాయడు కొరిపిల్లి అప్పలరాజు రెడ్డి రాజగోపాల్ చింతలపూడి రాందాస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాడంగి: అహర్నిశలూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం

జెండా మోసిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమని బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా గజరయన వలస గ్రామంలో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి కట్టారు. దివంగత ఎమ్మెల్యే జయ ప్రకాష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నత కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు అయిందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైన కార్యకర్తలు నిర్భయముగా తెలుగుదేశం పార్టీ పటిష్ట కోసం నిలబడ్డారని కొనియాడారు. పనిచేసే కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరైన గుర్తింపు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి భాస్కర్ రావు, మల్లంపేట సర్పంచ్ పద్మావతి, బాడంగి సర్పంచ్ కండి రమేష్, ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాస్, ఎల్ సత్యం, గుణుపూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంబటి నాయుడు, బీసీ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ బొంతు తిరునాథ నాయుడు తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల్లో నిర్వహించుకున్నారు. మల్లంపేట గ్రామంలో సర్పంచ్ పద్మావతి , రమేశ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణని చేపట్టారు. భీమవరంలో సర్పంచ్ చప్ప తిరుపతి నాయుడు, బలగ తవిటి నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

లక్కవరపుకోట: తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ హవీద్ భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ శు భాకాంక్షలు తెలిపారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన పార్టీ పసుపు జెండాను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ 43 ఏళ్లుగా తెలుగు ప్రజల తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులతో సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తలు తెలుగులోని పోరాటం, నిబద్ధత త్యాగ గుణమని, పీకపై కత్తి పట్టిన జై తెలుగుదేశం అనే నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అని అన్నారు. ఎన్టీ రామారావు విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలిసి పోలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ ఎండ ఎగరవేశారు. మండలంలోని వివిధ గ్రామాలలో రంగరాయపురంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, రంగాపురంలో పార్టీ నాయకులు పిల్లల ఇన్నాయుడు తదితర గ్రామాలలో పసుపు జెండా రెపరెవలాడింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు కరేడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

భోగాపురం : టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల

వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన భోగాపురం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తిచేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆరోపించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నాటి కాంగ్రెస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు టీడీపీని స్థాపించారని అన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీకి దక్కిందన్నారు.ఎన్టీ రామారావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెన్నిదిగా నిలిచారని చెప్పారు. మహిళలకు ఆస్తిలో వాటా, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మండలాల ఏర్పాటు, హుస్సేన్‌సాగర్‌లో అతిపెద్ద బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగుయువత లోకేష్ బాబు, యూనిట్ ఇన్చార్జి బొద్ద రమణబాబు టిడిపి నాయకులు కనకరెడ్డి ,రాము ,అన్నమయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తవలస : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ

వేడుకలు కొత్తవలస మండలంలోని వివిధ గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తవలస మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, సీనియర్ నాయకులు కోళ్ళ శ్రీను, లాలం అర్జునరావు, బొబ్బిలి అప్పారావు తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జంక్షన్లోని ఎన్టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తల్లో నూతనోత్సాహన్ని నింపారు. కేక్ కట్ చేసి సంభరాలు చేశారు. మజ్జిగ పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే బలిఘట్టం గ్రామంలో మాజీ సర్పంచ్ కొరుపోలు అప్పారావు ఆధ్వర్యంలోనూ, తుమ్మికాపల్లిలో పిల్లా అప్పలరాజు ఆద్వర్యంలోనూ, నిమ్మలపాలెంలో గొంప దుర్గ ఉమేష్ ఆద్వర్యంలోనూ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశపాత్రునిపాలెం గ్రామంలో తెలుగుతమ్ముళ్ల ఉత్సాహంగా వేడుకలు నిర్వహించి, జెండాను ఆవిష్కరించారు.

వేపాడ : మండల కేంద్రమైన వేపాడలో స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరై ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవంగా అన్న నందమూరి తారక రామారావు నిలిచారని తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచి రాష్ట్ర ప్రజలకు అనే సంక్షేమ పథకాలు ద్వారా అభివృద్ధి బాటలో నడిపించారని ఆయన మన మధ్యలో లేకున్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలుకు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ నిలిచి ఉన్నారన్నారు.అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దుస్సాలు వాళ్ళ కప్పి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,నియోజకవర్గ అధ్యక్షురాలు గుమ్మడి భారతి మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, గోల గాన కృష్ణమూర్తి, నిరుజోగి దాలి నాయుడు, బంగారు నాయుడు,బాజంకి మహేష్,గుంటపల్లి దేముడు నాయుడు,గోగాడ జగన్నాథం నాయుడు, గుమ్మడి గణేష్, రవి, వేచలపు జగ్గు బాబు రామకృష్ణ, శానాపతి గణేష్,చల్ల వెంకట్రావు, నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామభద్రపురం : మండలంలోని 22 గ్రామపంచాయతీలో 44

టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆయా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరిపించారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు . రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలివైనవాడిని రాష్ట్రం గురించి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. అలాగే మి ర్తి వలస ,లో టిడిపి నాయకులు లక్ష్మీ నాయుడు, ఎంపిటిసి ప్రతినిధి బెవ ర చిన్నారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయభాస్కరరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఆవిష్కరించారు. అలాగే అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు తెలుగు తమ్ముళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గజపతినగరం : మండలంలోని టిడిపి ఆవిర్భావ

దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. గ్రామ గ్రామాన ఈ వేడుకలు జరగగా ప్రధానంగా నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరంలోని పార్టీ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించ డంతో పాటు పెద్ద కేక్ ను కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలపాటు పార్టీ ప్రజల్లో మమేకమై ఉందని భవిష్యత్తులో పార్టీకి మున్ముందు ఇంకా మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, గజపతినగరం మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, బోండపల్లి మండల పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

40మందికి నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని నిమ్మలపాలెం గ్రామంలో పార్టీ అధ్యక్షుడు వర్రి రాము, యూనిట్ ఇన్చార్జి గొంప దుర్గ ఉమేష్ తదితరుల ఆధ్వర్యంలో సుమారు 40 మంది నిరుపేదలకు నిత్యావసరాలను పంపిణీ చేసారు. ముందుగా పార్టీ 43వ ఆవిర్భావ దినత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బూత్ ఇన్చార్జి గొంప పోతు నాయుడు, వార్డ్ మెంబర్ చీపురుపల్లి దాలినాయుడు, సిరిమల్ల పైడిరాజు, గొంప అయ్యన్న, గొంప పెదబాబు, మండల సత్యనారాయణ, బొబ్బర బంగారునాయుడు, అక్కిరెడ్డి అచ్చింనాయుడు, ముమ్మన నారాయణరావు, పాపాన కృష్ణ, గుడివాడ వీర్రాజు, సిరికి శ్రీరామమూర్తి, వర్రీ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మైనరు డ్రైవింగుతో చట్టపరమైన చిక్కులు ఎన్నో... : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

మైనరుడ్రైవింగ్‌కు పాల్పడిన వారిపై 2024లో 2747 కేసులు, 2025 (మార్చి వరకు) 976 కేసులు నమోదు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మైనరు డ్రైవింగుతో చట్టపరమైన చిక్కులు తప్పవని, 18సం.లు లోపు వయస్సు కలిగిన వ్యక్తులు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అటువంటి వ్యక్తులు డ్రైవింగు చేయుట వలన రహదారి ప్రమాదాలు, అనర్థాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 29న అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడవడంలో తగినంతఅనుభవం, ప్రమాదాలను అంచనా వేసే నేర్పు లేకపోవడం, వాహనాల వేగాన్ని నియంత్రించలేక పోవడం, ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు తరుచూ ఉల్లంఘించడం, రహదారి భద్రత ప్రమాణాలు పాటించక పోవడం వలన రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటాయన్నారు. మైనర్లు వాహనాలు నడుపుట వలన కలిగే అనర్థాలకు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులు చట్టరీత్యా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులైతే ప్రమాద భీమాను చెల్లించేందుకు సదరు భీమా కంపెనీలు నిరాకరిస్తాయన్నారు. మైనర్లుకు వాహనాలు నడిపే అర్హత లేని కారణంగా భీమా చెల్లింపులు నిరాకరిస్తే, ఆ ఆర్థిక భారం కుటుంబంపైనే పడుతుందని, భీమా సొమ్ము చెల్లించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే పడుతుందన్నారు. ఈ కారణంగా కుటుంబసభ్యులు ఆర్థికంగా సొమ్మును నష్టపోవాల్సి వస్తుందన్నారు. మైనర్లు వాహనాలు నడుపుటలో అనుభవం లేని కారణంగా ఇతరుల ప్రాణాలకు, రహదారిలో నడిచే వ్యక్తుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. వాహనదారులు, మైనర్లు తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు నడిపే అర్హత (లైసెన్సు) లేకుండా డ్రైవింగుకు అనుమతించ వద్దన్నారు. డ్రైవింగుకు సంబంధించి శిక్షణ పూర్తయి, నిర్దేశించిన వయస్సు వచ్చిన తరవాతనే లైసెన్సు పొంది, వాహనం నడిపే అర్హత సాధించిన తరువాతనే డ్రైవింగుకు ఉపక్రమించాలని కోరారు. ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగు వలన కలిగే ఇబ్బందులు, అనర్థాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపేందుకు మైనర్లు దూరంగా ఉండాలన్నారు. చట్టపరమైన నిబంధనలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. కావున, వాహనాలను డ్రైవింగు చేసేందుకు మైనర్లను అనుమతించ వద్దని, వాహన యజమానులు, తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. మైనరు డ్రైవింగును జిల్లా పోలీసు యంత్రాంగం తీవ్రంగా పరిగణించి మైనరు డ్రైవింగుకు పాల్పడిన వారిపై 2024లో 2747 కేసులు, 2025 (మార్చి వరకు) 976 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే శిక్ష

న్యాయమూర్తి కె.శారదాంబ

విశాలాంధ్ర-రాజాం : స్త్రీలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని, పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కె. శారదాంబ చెప్పారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధక చట్టం అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పనిచేసే ప్రదేశాల్లో అందరూ స్నేహితులుగా, సోదరభావంతో పనిచేయాలన్నారు. స్త్రీలకు ఇబ్బందికర సంఘటనలు ఎదురైతే ధైర్యంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, అప్పుడు న్యాయం జరుగుతుందన్నారు. ఒకవేళ బాధిత మహిళ ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితిలో ఉంటే, ఆమె అనుమతితో లీగల్ హెయిర్స్ గాని, బంధువులుగానీ, స్నేహితులుగానీ, తోటి ఉద్యోగులు గాని ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉందన్నారు.

అధికారుల పనితీరుపై మండిపడ్డ సభ్యులు

విశాలాంధ్ర-మెంటాడ : వ్యవసాయ, ఆర్డబ్ల్యూ ఎస్, ఉపాధి హామీ, గృహ నిర్మాణ శాఖ, తదితర శాఖల అధికారుల పనితీరు పట్ల మండల గౌరవ సభ్యులు మండిపడ్డారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. శాఖల వారీగా తమ ప్రగతి నివేదికలను సభ్యుల ముందు చదివి వినిపించాలని అధికారులను ఎంపీపీ కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ ను ఇద్దన వలస సర్పంచ్ రాయిపల్లి రామారావు రక్షిత మంచినీటి పథక నిర్వహణ బాధ్యతలను గుత్తేదారునికి అప్పగించడం పట్ల, విద్యుత్ బిల్లులు అధికం కావడంతో, సర్పంచ్ ను సంప్రదించకుండా వారి జీతభత్యాలు చెల్లించడం అమానుషమని ఆయన ప్రశ్నించారు. మూడేళ్ల కిందట జరిగిన విషయాన్ని తమరు నన్ను అడిగితే నేనేం సమాధానం చెప్తానని ఆయన జవాబు ఇచ్చారు. పైపులైన్లు మరమ్మత్తులు చేయడానికి లేని శ్రద్ధ ప్రజాధనం వృధా చేయడానికి ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారి గోకులకృష్ణ పనితీరు పట్ల మండల సభ్యులు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారు. ప్రజా ప్రతినిధులకు గౌరవించకుండా తమ ఇష్టానుసారం, తమకు నచ్చిన విధంగా విధులు నిర్వహిస్తున్నారని మండల సభ్యులు ఆరోపిస్తున్నారు. గృహ నిర్మాణ శాఖ ఏ ఈ పదవి విరమణ కావడంతో ఇన్చార్జి ఏఈ మండల సభ్యులకు తెలియని పరిస్థితి ఏర్పడింది. గృహ నిర్మాణ పనులు కుంటు పడే పరిస్థితి ఏర్పడింది. బిల్లులు పడక లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని మండల సభ్యులు ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఉపాధి పనులు కల్పించక పోవడంతో వలస బాట పడుతున్నారని, పనులు కావాలని కూలీలు పలుమార్లు కార్యాలయ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పనులు కల్పించకపోవడంలో ఆంతర్యం ఏమిటని సభ్యులు ప్రశ్నించారు. సుమారు పది వారాలుగా చేసిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో కూలీలు లబోదిబోమంటున్నారని ఏపీవో చిన్నప్పయ్యను ప్రశ్నించారు. అలాగే ప్రతి శాఖలోనూ లోటుపాట్లను మండల సభ్యులు ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భానుమూర్తి, జిల్లా ప్రాదేశిక సభ్యులు, లెంక సన్యాస ప్పలనాయుడు, మండల తహశీ ల్దార్ కె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు, టి దుర్గ లతోపాటు ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవం రోజునే వర్గ పోరు

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజునే వర్గ పోరు కూడా బయటపడింది. ఈ నియోజకవర్గంలో నాయకత్వం వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నాయకత్వాన పార్టీ నడుస్తోంది. శ్రీనివాస్ విషయానికి పెద్దగా విపక్ష రాకపోయినా ఆయన చుట్టూ ఉన్న చోట మోట నాయకులు వల్ల తలనొప్పిగా తయారయింది. ఈ రోజున ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రెండు వర్గాలు వారు వేరువేరుగా పార్టీ పతాకాలను ఒకే గ్రామంలో ఆవిష్కరించడం ఎందుకు తార్కాణం గతంలో పార్టీ కోసం పనిచేసిన కొంతమంది నాయకులు దూరంగా పెట్టడం అందరిని ఆశ్చర్యపరుస్తుంది. బోండ పల్లి మాజీ జడ్పిటిసి సాక్షాత్ గజపతినగరం మండలం పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు మాజీ స్థానిక ఆసుపత్రి మాజీ చైర్మన్ మిత్తి రెడ్డి వెంకటరమణ లతో పాటు చాలామంది దుమ్మా కొట్టారు గజపతినగరం మండలం మరుపల్లి గ్రామంలో సర్పంచ్ గా ఉన్న లెంక రామలక్ష్మి భర్త సత్యనారాయణ నాయకత్వాన ప్రధానంగా పార్టీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రామలక్ష్మి తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కొత్త బగ్గం గ్రామంలో కూడా ఇదేవిధంగా వర్గ పోరు జరుగుతుంది. మంత్రి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం లో కూడా నాయకుల పనితీరు పట్ల గుసగుసలు వినిపించడం ఈ వర్గ పోరికి తార్కాణం.

జన నేతల ఆపన్న హస్తం

విశాలాంధ్ర-భోగాపురం : నిరుపేద అయిన యువతి వివాహానికి జనసేన నేతలు ఆర్థిక సహాయం అందించి తమ పెద్ద మనసు చాటారు. మండలంలో చాకివలస పంచాయతీకి చెందిన నిరుపేద కదంబ శ్రీను తన కుమార్తె కనీస వివాహ ఖర్చులు కూడా పెట్టుకోలేని స్థితిలో బాధపడుతున్నవిషయం జనసేన నాయకులు తెలుసుకొని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. .ఎమ్మెల్యే నాగ మాధవి ఆదేశాల మేరకు చాకివలస పంచాయతీ జనసేన నాయకులు లంక సత్యనారాయణ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలు కదంబ శ్రీను కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వందనాలు రమణ, మట్ట అయ్యప్ప రెడ్డి, చాకివలస పంచాయతీ ప్రెసిడెంట్ లంక రాము, పదాల శ్రీనువాసరావు,చెల్లుబోయిన రాము గారు, సి హెచ్ సి మెంబెర్ బొల్లు త్రినాధ్, రాధాకృష్ణ రెడ్డి ,మాత నవీన్, గుండు దిలీప్, మైలపల్లి నరసింహులు ,దాలి రెడ్డి, రాంబాబు ,సీతంనాయుడు, అప్పలనాయుడు, షణ్ముఖ, గోవింద్ ,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలుంటే వెంటనే తెలియజేయండి

పంచాయితీ సమావేశంలో సర్పంచ్ రామస్వామి

విశాలాంధ్ర-కొత్తవలస : వేసవి దృష్ట్యా కొత్తవలస మేజరు పంచాయితీ పరిధిలోని వార్డుల్లో తాగునీటి సమస్యలుంటే సభ్యులు వెంటనే తెలియజేయండని మేజరు పంచాయితీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి తెలిపారు. పంచాయితీ కార్యాలయంలో ఈఓ శైలజ ఆధ్వర్యంలో శనివారం పంచాయితీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామస్వామి మాట్లాడుతూ ఎండ తీవ్రతల దృష్ట్యా పంచాయతీ పరిధిలో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీటి కుళాయిలు మరమ్మత్తులకు గురైతే వెంటనే పంచాయతీ కార్యదర్శి దృష్టికి గాని తన దృష్టికి గాని తీసుకువచ్చినట్లయితే సిబ్బందిచే మరమ్మత్తులు చేపట్టి సమస్య పరిష్కరించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. అలాగే ఇప్పటివరకూ వార్డుల్లో కొందరు సభ్యులు చేపట్టిన అభివృద్ధి పనులకు సంభందించిన పాత బిల్లుల బకాయిలు చెల్లించేందుకు గానూ ఈ సభలో ఎటువంటి కొత్త తీర్మానాలు ప్రవేశపెట్టడం లేదని సభ్యులు అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. గత సమావేశం నుంచి నేటి వరకూ పంచాయితీలో జమ-ఖర్చుల వివరా లను సభలో తెలిపారు. 2025-26కు గానూ రోజువారి మార్కెట్ ఆసీల వసూళ్లు, సులాభ్ కాంప్లెక్స్ నిర్వహణ, పాత దినపత్రికల వేలం, కాంట్రాక్టు పద్దతిపై 38మంది పారిశుధ్య పనివారు, ఆరుగురు ఎలక్ట్రిషన్లు, 12మంది పంపు ఆపరేటర్లు, 8మంది పారిశుధ్య వాహన డ్రైవర్లు, సిబ్బందికి యూనిఫాం, చెప్పులను సప్లై చేసేందుకు, ఇతర అంశాలకు గానూ తక్కువ ధరకు టెండర్లు ఇచ్చిన వారికిస్తున్నట్లు సభలో సభ్యుల ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు సబ్యులు పాల్గొన్నారు.

10వ తరగతి సోషల్ పరీక్ష వాయిదా

విశాలాంధ్ర-భోగాపురం : మార్చి 31న జరగాల్సిన పదవ తరగతి సోషల్ స్టడీస్ పరీక్ష రంజాన్ కారణంగా వాయిదా పడింది. ఈ పరీక్షను ఏప్రిల్ 1న(మంగళవారం) ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహిస్తామని విద్యాశాఖ ప్రకటించినట్టు ఎం.ఈ.ఓ రమణమూర్తి తెలిపారు. ఈ మార్పును పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు అందరు గమనించాలని అయన కోరారు. పరీక్ష సిబ్బంది, అన్ని యాజమాన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని అందరికి తెలియజేయాలని కోరారు.

పాస్టర్ ప్రవీణ్ అనుమానస్పద మృతి పట్ల శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానస్పద మృతి పట్ల పాయకరావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్లు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి జాతీయ రహదారి జైజంక్షన్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతిపై చాలా అనుమానాలు ఉన్నాయన్నారు. దీనిపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టి, కారకులపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతి ర్యాలీకి పాయకరావుపేటకు చెందిన దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, నెలపర్తి అర్జున్, పల్లా విలియం కేరి సంఘీభావం తెలిపారు. ఈ కార్య క్రమంలో పాస్టర్లు ఎం.దానియేలు, దయారత్నం, యోహాన్, ఐజయ్య, ఎస్.సాల్మాన్‌రాజు, బండి అనిల్, పిల్లి ప్రకాష్, రక్షణ ప్రసాద్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయంలో 50 శాతం రాయితీపై పన్నుల వసూలుకు ప్రత్యేక కౌంటర్లు

విశాలాంధ్ర-విజయనగరం : ఆస్తిపన్ను బకాయిలపై ప్రభుత్వం 50శాతం వడ్డీ రాయితీ ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 30, 31 తేదీలలో నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్ను వసూళ్ళకై ప్రత్యేక కౌంటర్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ ప్రకటనలో తెలిపారు. వడ్డీ పై రాయితీ వినియోగించుకునేందుకు ఈనెల 31వ తేదీతో గడువు ముగియనున్నదని చెప్పారు. గత రెండు రోజులుగా పెద్ద ఎత్తున పన్ను బకాయిలు చెల్లించేందుకు ప్రజలు వస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆది, సోమవారాలలో కూడా ఆస్తిపన్ను వసూళ్ళ కౌంటర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలపై విషయాన్ని గమనించి వెంటనే పన్నులు చెల్లించాలని సూచించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని నగర ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో భోగ భాగ్యాలతో మరింత అభివృద్ధి బాటలో పయనించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

సబ్ జైల్‌ను జిల్లా న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఉత్తర్వులు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి విజయనగరం సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి, వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను గూర్చి తెలియజేశారు. ఆవిధంగా ఖైదీల పట్ల వివక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్‌ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను తనిఖీ చేసితిరి. జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు. జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు. రిమాండ్‌లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. ఖైదీలు భోజనం చేస్తుండగా వారి ఆహారాన్ని పరిశీలించి భోజనం బాగుందా లేదా అని ఆరా తీశారు. స్టోర్ రూమును, మరుగుదొడ్లను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. మీ అకస్మిక తనికి తనిఖీలో భాగంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కే.సూర్య ప్రకాష్, డిప్యూటీ లీగలేడు కౌన్సిల్, డి సీతారాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కుమారి, పిబిఎస్ సాయి పవిత్ర, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సూపరింటెండెంట్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ : వేసవి కాలం దృశ్య గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ అన్నారు.మండల పరిషత్ సమావేశ భవనంలో శనివారం ఆయన గ్రామ కార్యదర్శులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎండలు మండిపోతు న్నందున గ్రామాల్లో ప్రజలకు తాగునీటికీ ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి ఎద్దడి నివారణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారని,దీనిపై మండలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,అలాగే మండల స్థాయి అధికారులంతా సమన్వయంతో పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో మంచినీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అని చూడాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అధికారులపై ఉందన్నారు.గ్రామ కార్యదర్శులు సర్పంచులతో చర్చించి తాగునీటి ట్యాంకులను క్లీనింగ్ చేస్తూ క్లోరినేషన్ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ,మండల స్థాయి అధికారులు గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అక్రమకట్టడాలు, కబ్జాలు అరికట్టాలి

జనసేన ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి నియోజకవర్గంలో గల నాలుగు మండలాల పరిధిలో అక్రమ కట్టడాలు కబ్జాలు అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగిరి శ్రీనివాసరావు అన్నారు. చీపురుపల్లి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడారు. నియోజవర్గ నాలుగు మండలాల్లో రోజురోజుకి అక్రమాలు, కబ్జాలకు ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతుందని, పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని ప్రజలు వాపోతున్నారని విసినిగిరి అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్తులు భూములు ఆక్రమణలకు కబ్జాలకు గురవుతున్నప్పటికీ అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన అన్నారు. అక్రమార్కులు చేస్తున్న కబ్జాలను ఆక్రమణను అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అధికారులు తీరుపై ప్రజలంతా అసహనానికి గురవుతున్నారన్నారఅన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ,ఇరిగేషన్ యంత్రాంగం వీటిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి చెడ్డపేరు తేకుండా చూడాలని ఉసిరి గిరి అధికారులకు సూచించారు. చీపురుపల్లి మండలంలో సాక్షాత్తు అమ్మవారి ఆలయమునకు వెళ్లే దారిలో పక్కన అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని, ఎంపీడీవో ఆఫీస్ ఎదురుగా సొసైటీ భూమిలో బాల భవన్ ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, పులకడ చెరువు దగ్గర తోటపల్లి కాలువ రాజాం రోడ్డు లైన్‌లో ఆక్రమణకు గురైందని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో నియోజక వర్గంలో ప్రతీ మండలంలో ఉపాధి హామీ పనికి నోచుకోక అనేక చెరువులు గత వైసీపీ ప్రభుత్వంలో ఆక్రమణకు గురయ్యాయని, రాయవలస పంచాయతీ నాగంపేట సుమారు 11ఎకరాలు 80 సెంట్లు చెరువు సైతం ఆక్రమణకు గురైందని నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారని తెలిపారు. నియోజవర్గంలో గత ఐదు సంవత్సరాలు ఏ చెరువులకు ఉపాధి హామీ ద్వారా పనులు చేపట్టలేదో వచ్చే ఏప్రిల్ నెల నుంచి ప్రారంభమయ్యే నూతన పనుల్లో ఆ చెరువులన్నింటికి ఉపాధి హామీ పని పెట్టాలని సంబంధిత ఎంపీడీవోలు, ఉపాధి హామీ ఏపీవోలు బాధ్యత తీసుకొని గ్రామ అభివృద్ధిలో రాబోయే వర్షాకాలం నాటికి చెరువులన్నీ నిండుకుండలా నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, షూస్, టీ షర్టు పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు శనివారం నాంది ఫౌండేషన్ సమకూర్చిన షూస్ బ్యాగులు రెండేసి టీ షర్ట్ లను గురుకుల పాఠశాల డిసిఓ రూపావతి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు.నాంది ఫౌండేషన్ సంస్థ టీచర్స్ కే.నాగప్రసన్న,జే.గంగాభవాని లు మాట్లాడుతూ విద్యార్థులకి ఫుట్బాల్ ఆటపై శిక్షణ ఇవ్వడం స్పోర్ట్స్ కి సంబంధించి మంచి ప్రావీణ్యం తీసుకురావడం నాంది ఫౌండేషన్ సంస్థ లక్ష్యమన్నారు.హెచ్చిసిఎల్ దాతల సహకారంతో విద్యార్థునులకు అందరికీ వాటర్ బాటిల్స్ మరియు సర్టిఫికెట్లు అందించారు. పాకెట్ బుక్స్ వర్క్ బుక్స్ నైపుణ్యం సాధించిన విద్యార్థినులకు ప్రతిభ కనబరిచిన వారికి స్కూల్ బ్యాగులు ట్రోఫీలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యు.ఉషారాణి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే బేబీనాయన ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బొబ్బిలి:పట్టణం పాతకోటలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి బోధనా విధానం, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం గురించి వాకబు చేయగా అప్పుడప్పుడు భోజనం బాగోవడంలేదుని ఎమ్మెల్యే బేబీ నాయన దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే బేబీ నాయన విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు..పిల్లలు చిన్న చిన్న ప్లేట్లలో భోజనం చేయడం గమనించిన ఎమ్మెల్యే బేబీనాయన వారందరికీ ఒకేలాంటి ప్లేట్లను తాను కొని పంపిస్తానని చెప్పారు. అలాగే, ఆహారం విషయంలో ఎటువంటి రాజీ పడవద్దని, నాణ్యత లోపించకుండా లిప్రతిరోజూ పిల్లలకు రుచికరమైన ఆహారం పెట్టాలని హెచ్చరించారు.అనంతరం, ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని, అందుకు ప్రభుత్వం తరుపున ఎలాంటి సహకారం కావాలన్నా తనతో చెప్పమని తెలిపారు.

నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా నాటుసారా నియంత్రణే లక్ష్యం

విశాలాంధ్ర-రాజాం/వంగర : ఈరోజు వంగర మండలం లో కోదుల గుమడ, సంగాం, రేగిడి ఆముదాల వలస మండలంలో మీసాల డోలాపేట గ్రామాలలో రాజాం, ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, నాటుసారా అమ్మకాలను నిరోదించే ఉద్దేశ్యం తో గ్రామం లోని ప్రజలకు చైతన్య పరిచే విధంగా నాటుసారా పై విస్తృత అవగాహనా కార్యక్రమం లినవోదయం 2.0లి లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 ప్రచార రథం ద్వారా కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది. నవోదయం 2.0 గురించి తెలిపే గోడ పత్రికలు అంటించి, కరపత్రాలను పంచి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. నాటుసారా పై సమాచారం ఇవ్వవలసిన టోల్ ఫ్రీ నెంబర్ 14405 నకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. జి. మాన్యాలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైభవంగా నూకాలమ్మ తల్లి పండగ

అధికసంఖ్యలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని, వావిలపాడు, బొద్దాం, వేపాడ, సోంపురం, అరిగి పాలెం,తదితర గ్రామాల్లో కొత్త అమావాస్యను పురస్కరించుకొని నూకాలమ్మ తల్లి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. కొత్తఅమావాస్యని పురస్కరించుకొని భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించు కోవడమే కాకుండా మొక్కులు తీర్చుకున్నారు. వావిలపాడు గ్రామంలో శుక్రవారం తోలేళ్ల పండగ, శనివారం అమ్మవారి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. అలాగే ఆదివారం నూకాలమ్మ తల్లి జాతరను పురస్కరించుకొని మధ్యాహ్నాం మూడు గంటలకు ఎడ్ల పరుగు పోటీలు రాత్రి 8 గంటల నుండి డాన్స్ బేబీ డాన్స్ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పది మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు



విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం గొంగాడవలసలో అక్రమ మద్యం అమ్మకాలు చేస్తున్నారని స్థానికలు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ సీఐ పామోటి చిన్నమనాయుడు సిబ్బంది తో దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించగా పది మద్యం సీసాలతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పామోటి చిన్నమనాయుడు విలేకరులకు తెలిపారు.

శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని గాలి భీమవరం పంచాయతీ జాగరపువాణిపాలెం గ్రామంలో శనివారం కొత్త అమావాస్య సందర్భంగా వెలిసి ఉన్న శ్రీ నూకాలమ్మ తల్లి పండుగ మహోత్సవంలో పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, కూటమి నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, బర్నికాన సాయినాథరావు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, జనసేన మండల అధ్యక్షులు కర్రి కనకరాజు ,గవర అప్పారావు, కర్రీ నరసింగరావు, మామిడి శంకర్రావు,మామిడి కొండాజి, గవర సత్తిబాబు, ఈపు అప్పలరాజు, నోట్ల శ్రీను, చిట్టి పోయిన అప్పారావు, కాపుశెట్టి సత్తిబాబు నోట్ల అప్పారావు పాలిక బాబురావు, పోలారపు చెన్నారావు, పోలారపు రమణ, పోలర్పు కృష్ణ, పల్లి మంగరాజు కాపుశెట్టి రమణ, బోకం స్వామి నాయుడు, సింగంపల్లి శ్రీనివాసరావు ,సబ్బవరపు నాయుడు, దాసరి రాము, కూటమి నాయకులు కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొనడం జరిగింది.